# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

మంగళవారం | 21 జులై , 2026 | పేజీలు : 6




వివరాలు మెయిన్‌లో

**ఆరు గ్యారంటీలను అమలు పరచాలి**

## ఎల్‌నినో ప్రభావంపై ఉమ్మడి నల్లగొండ జిల్లాకు

# ముందస్తు కార్యాచరణ

### ప్రజలకు ఇబ్బందులు రాకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

### ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశంలో మంత్రులు, ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం



ప్రజాపక్షం/నల్లగొండ : ఎల్‌నినో ప్రభావం వల్ల రాబోయే రోజుల్లో తాగునీరు, విద్యుత్, వ్యవసాయం తదితర రంగాల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కో కుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, ఎస్‌సి సంక్షేమ శాఖ మంత్రి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్‌చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు.సోమ వారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనే సంసి ద్ధత,ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహం తదితర అంశాలపై నిర్వహించిన ఉమ్మడినల్లగొండ జిల్లా సమీక్ష సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. సమావేశంలో రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడి,నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డిలతోపాటు ఎమ్మె ల్యేలు,ఎమ్మెల్సీలు,జిల్లా కలెక్టర్లు,ఉన్నతాధికారులు పాల్గొన్నారు. (మిగతా వార్త మెయిన్‌లో)



వివరాలు మెయిన్‌లో

## అమెరికా- భారత్ వాణిజ్య ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలి

22న రాష్ట్రవ్యాప్తంగా ట్రంప్, మోదీ దిష్టిబొమ్మల దహనం

రైతులకు పిలుపునిచ్చిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం

యాదగిరిగుట్టలో ముగిసిన 3రోజుల రాష్ట్ర శిక్షణ తరగతులు

భూభారతిపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి

## బుల్లెట్ ట్రైన్ కారిడార్ అలైన్‌మెంట్‌లో సూర్యాపేటను మళ్లీ చేర్చాలని అఖిలపక్షం, ప్రజాసంఘాల ధర్నా



వివరాలు మెయిన్‌లో

సూర్యాపేట జిల్లాలో గత 20 సంవత్సరాలుగా రైల్వే మార్గం కోసం పోరాటాలు

వివిధ డిమాండ్లతో అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం



## మునుగోడు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

ప్రజాపక్షం/చండూరుః మునుగోడు నియోజకవర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తన ప్రథమ కర్తవ్యం అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. చండూరు మండలంలోని దోనిపాముల గ్రామంలో సోమవారం దోనిపాముల నుండి నెర్మట ,కొండాపురం మీదుగా మునుగోడు మండలంలోని కొంపల్లి గ్రామం వరకు 37కోట్ల 90లక్షల రూపాయల వ్యయంలో 13 కిలో మీటర్ల మేర ఉన్న ఆర్ అండ్ బి రోడ్డు అభివృద్ధి పనులకు సోమవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులు , అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు ఉన్న లింక్ రోడ్లను బిటి రోడ్లుగా నిర్మాణ పనులు జరగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్ అండ్ బి కార్యనిర్వాహక అధికారి శ్రీధర్ రెడ్డి , పర్యవేక్షక ఇంజనీర్ మోహన్ , అండ్ ఆండ్ బి ఏఈ శ్రీనివాస్‌రెడ్డి , చండూరు మున్సిపాలిటీ చైర్మన్ కోడి శ్రీనివాసులు , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్కల బిక్షం , ఎంపిడిఓ యాదగిరి , దోనిపాముల సర్పంచ్ దాసరి అలివేలు పాల్గొన్నారు.


## ప్రజావాణికి అత్యంత ప్రాధాన్యత

### జిల్లా అదనపు కలెక్టర్ బి. హరిసింగ్

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ ః ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ బి. హరిసింగ్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాల యంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా, డివిజన్ స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. అధికారులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణిలో మొత్తం 106 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ ప్రేమ్‌రాజ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## కోహెన్స్‌పై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు



ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : సూర్యాపేట పట్టణంలోని వస్త్రాంతండ సమీపంలో ఉన్న కోహెన్స్ ఫార్మా (సువెన్) ఫ్యాక్టరీతో తండవాసులు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని ఫార్మా కంపెనీ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం జాయింట్ కలెక్టర్ బి. హరిసింగ్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఫార్మసి కంపెనీ యాజమాన్యంపై అధికారులకు ప్రజల నుంచి ఫిర్యాదులు అందుతున్న పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. వాతావరణ కాలుష్యంతోపాటు తాగు, సాగు నీరు కూడా విషపూరితంగా మారి ప్రజలు, మూగజీవాలు సైతం మృత్యువాత పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తండ వాసులు సేవ్య, అశోక్, తారాసింగ్, పరమేష్ పాల్గొన్నారు.



## అన్నదాన వితరణ

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** మున్సిపాలిటిలోని శ్రీవిజయ దుర్గ ఆలయంలో కొలువైన శ్రీ వారాహిమాత మాలదారుణ ధరించిన స్వాములకు సోమవారం హుజూర్‌నగర్ జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సరికొప్పుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సరికొప్పుల నాగేశ్వరరావు 14వ వార్డు కౌన్సిలర్ సరికొప్పుల విజయలక్ష్మి స్వయంగా స్వాములకు అన్నప్రసాదాన్ని వడ్డించి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వారహి మాత మాలదారణ స్వాములు, భక్తులు, కొమ్మరాజు శ్రీను, అంజి, మహేష్, భాస్కర్ పాల్గొన్నారు.

## టీకాలు వేయించాలి

**ప్రజాపక్షం/అర్వపల్లి :** గొర్రెలు, మేకలకు సీజనల్ వ్యాధులు సోకకుండా ముందస్తుగా టీకాలు వేయించాలని గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న కోరారు. సోమవారం మండలంలోని రామన్నగూడెం గ్రామంలో పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు పిపిఆర్ టీకా వేశారు. వానాకాలం సీజన్‌లో తడిసిన పచ్చిగడ్డి మేయడం వల్ల వ్యాధులు సోకే ప్రమాదము ఉందని తెలిపారు. వ్యాధులు సోకకుండా ముందస్తుగా ఈ టీకాలు వేయిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి అనిల్ కుమార్, పద్మ, సురేందర్, లింగయ్య, రైతులు వినయ్ యాదవ్, వెంకన్న, సైదులు, నర్సయ్య పాల్గొన్నారు.

## బిఎల్‌ఒలకు సహకరించాలి

**ప్రజాపక్షం/నడిగూడెం:** మండలంలోని ఓటర్లు బిఎల్‌వోలకు సహకరించాలని తహసిల్దార్ ఎల్ మంగ తెలిపారు. ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రీయ ఇప్పటి వరకు 88శాతం పూర్తయినట్లు ఆమె తెలిపారు. ఇంకా 12శాతం మంది ఓటర్లు తమ వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉందని అన్నారు. మండలంలో 29 పోలింగ్ బూత్‌లు ఉన్నాయని, ప్రతి బూత్ పరిధిలో బిఎల్‌వోలు అందుబాటులో ఉన్నారని వారి వద్దకు వెళ్లి ఓటర్లు వారు అడిగిన సమాచారం అందజేసి వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. ఓటర్లు స్పందించి వెంటనే బిఎల్‌వోలకు సహకరించి వివరాలు నమోదు చేసుకోవాలన్నారు.

## ఘనంగా బేతెస్థ మినిస్ట్రీస్ వార్షికోత్సవం

**ప్రజాపక్షం/చివ్వెంల :** మండలంలోని ఖాసీంపేటలో బేతెస్థ మినిస్ట్రీస్ 19వ వార్షికోత్సవం బిషప్ దుర్గం ప్రభాకర్ కరుణశ్రీ (హెప్సిబా) ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగీకులుగా పాస్టర్ డాక్టర్ అబ్రాహాము జార్జి వెన్మాని (కేరళ) పాల్గొని దేవుని వాక్యాన్ని బోధించగా పాస్టర్ వై. యేసురత్నం (నల్లగొండ) తర్జుమా చేశారు. అనంతరం భక్తులకు ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు బిషప్ గడ్డం డేవిడ్ రాజు, నియోజక వర్గ అధ్యక్షులు రెవ. డాక్టర్ జలగం జేమ్స్, రెవ. ఏర్పుల క్రిస్టోఫర్, పాస్టర్ యం. రూబెన్, టి. కిరణ్ బాబు, పాస్టర్ కొండేటి లాజర్ పాల్గొన్నారు.




## పోచంపల్లి చేనేత ఖ్యాతి ఉన్నతిని ప్రపంచ నలుమూలల విస్తరించాలి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి చేనేత ఖ్యాతి ప్రత్యేక గుర్తింపు ఉన్నతిని ప్రపంచ నలుమూలల విస్తరించాలనీ భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు. పట్టణంలోని బాలాజీ గార్డెన్స్లో సోమవారం నిర్వహించిన పోచంపల్లి చేనేత సహకార సంఘం నూతన కార్యవర్గ పదవీ బాధ్యతల స్వీకరణ మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంఘం నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్న భారత లవకుమార్‌తో పాటు నూతన కార్యవర్గ సభ్యులను గజమాల శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమం, చేనేత పరిశ్రమ అభివృద్ధి, మార్కెటింగ్ సౌకర్యాల విస్తరణకు కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. పట్టణ కేంద్రంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మున్సిపాలిటీ కార్యాలయంలో తడక కల్పన ఫౌండేషన్ సంఘ మిత్ర సంయుక్త ఆధ్వర్యంలో పదవ తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు సిల్వర్, కాంస్య మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, రాష్ట్ర బిజెపి నాయకులు కర్ణాటి ధనంజయ, సీత శ్రీరాములు, పద్మశ్రీ గజం గోవర్ధన్, ఏడి శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సూరెపల్లి శ్రీనివాస్, సంఘం నూతన కార్యవర్గ కమిటీ తడక యాదగిరి ప్రజాప్రతినిధులు, నాయకులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## సుదర్శన్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ప్రజల కోసం జీవితాంతం సేవలందించిన మాజీ రాజ్యసభ్య సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే ఆకారపు సుదర్శన్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని టిడిపి మాజీ రాష్ట్ర కార్యదర్శి బయ్య నారాయణ, సూర్యాపేట నియోజక వర్గ మాజీ ఇంచార్జి నాతాల రాంరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న ఆకారపు సుదర్శన్ విగ్రహానికి ఆయన కుమారుడు, తుంగతుర్తి నియోజక వర్గ టిడిపి ఇంచార్జి ఆకారపు రమేష్ కుమార్‌తో కలిసి 16వ వర్థంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత కుటుంబంలో జన్మించిన ఆకారపు సుదర్శన్ తన సేవా తత్పరత, ప్రజాసంక్షేమ దృక్పదంతో విశిష్ట గుర్తింపు పొందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చివ్వెంల, సూర్యాపేట, పెన్‌పహాడ్ మండలాల అధ్యక్షులు ధరావత్ వెంకన్న, నకిరేకంటి ఉపేందర్ పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో గిన్నిస్ రికార్డు సాధించిన బొంకూరి అరుణ




**ప్రజాపక్షం/తుంగతుర్తి :** మండల కేంద్రానికి చెందిన బొంకూరి అరుణ చిన్నతనం నుండి విద్యతో పాటు క్రీడల్లో రాణించి, ఎన్నో అవార్డులను సాధించింది. దీంతోపాటు ప్రత్యేకంగా పిఈటి కోర్సులో ప్రవేశించి, మంచి వ్యాయామ ఉపాధ్యాయురాలుగా రాణిస్తూ సుమన్ షాడో కరాటేలో ప్రత్యేక శిక్షణ పొంది, మండలంలో గడిచిన ఐదు సంవత్సరాలుగా ప్రతిరోజు ఉదయం విద్యార్థులకు కరాటేలో శిక్షణ అందిస్తున్నారు. విద్యార్థులతో జిల్లా, రాష్ట్ర పోటీలలో అవార్డులను సైతం గెలిపించిన ఘనత ఆమెకే దక్కింది. ఏప్రిల్ 2026న హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో అత్యుత్తమ ప్రదర్శన ప్రదర్శించిన వారిలో భాగంగా, గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో అరుణకు స్థానం దక్కింది. ప్రపంచ స్థాయికి చెందిన రికార్డులో ఆమెకు పేరు దక్కడం పట్ల మండలంతో పాటు నియోజక వర్గానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల సందర్శన



**ప్రజాపక్షం/రామన్నపేట :** ఐఐసిటి డైరెక్టర్, శాంతి స్వరూప్ బట్నాగర్ అవార్డు గ్రహీత,ప్రముఖ శాస్త్రవేత్త డా. దుంబాల శ్రీనివాస్ రెడ్డి శోభనాద్రిపురం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డా.దుంబాల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాను చదువుకున్న తరగతి గదులను సందర్శించిన ఆయన నేను ఈ తరగతి గదిలోనే చదువుకున్నాను. పాఠశాలలో అమలవుతున్న బోధనా విధానాలను,ఉపాధ్యాయుల సేవలను పరిశీలించి అభినందించిన డా.దుంబాల శ్రీనివాస్ రెడ్డి పాఠశాల అభివృద్ధి కోసం రూ.50,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత్త డా.చౌదరి రూ పదివేల రూపాయలు, పాఠశాలలో గతంలో పనిచేసిన కొండకింది రామ్ రెడ్డి కుమారుడు,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కొండకింది అంజిరెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని పాఠశాల అభివృద్ధి కోసం అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టీచర్ కళావతీ, స్కూల్ స్టాఫ్ పరమేశ్వరి, లతీఫ్ భీ, సంధ్య, గీత టీచర్లు, సోషల్ వర్కర్ యెర్ర నరేష్, గ్రామ కార్యదర్శి పవన్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్ పాల్గొన్నారు.



## అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** మున్సిపాలిటిలోని అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని సిపిఐ రాష్ట్ర కమిటి సభ్యుడు దూళిపాళ ధనుంజయనాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన నేరేడుచర్లలో మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలన్ని నేరవేర్చాలన్నారు. మున్సిపాలిటిలోని అర్హులైన పేదలందరికి ఇచ్చి మాట నిలబెట్టుకోవాలన్నారు. పెన్షన్లు రెట్టింపు, చదువుకునే బాలికలకు ఉచితస్కూటిలు, వివాహిత మహిళలకు నెలకు 2500 ఆర్థికసాయం, ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి పదివేలరూపాయలు, భూమిలేని వ్యవసాయ కార్మికులకు, బిసిలకు సంవత్సరానికి 12వేల రూపాయల ఆర్థికసాయవంవ, బిసిలకు బజారలు ఏర్పాటు చేసి షాపింగ్‌మాల్స్ ఏర్పాటు చేసి కిరాయిలో లేకుండా చేతివృత్తులకు, దుకాణాలు కేటాయిస్తామని, ఎన్నో వాగ్దానాలు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దాదాన్ని అమలు చేయలేదన్నారు. ఆయన వెంట రావుల సత్యం, చిలకరాజు శ్రీను, కొమ్మరాజు వెంకట్, బత్తిని శ్రీనివాస్, భాస్కర్ పాల్గొన్నారు.


విద్యార్థుల అభ్యాసన ఫలితాల సామార్ధ్యాన్ని పెంచాలి

## తరగతి గదిలో ఆచరించాలి



**ప్రజాపక్షం/కోదాడ:** విద్యార్థుల అభ్యాసన ఫలితాల సామార్ధ్యాన్ని పెంచి, శిక్షణలో నేర్చుకున్న విషయాలను తరగతి గదిలో ఆచరించాలని మండల విద్యాధికారి సలీంషరీఫ్ అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో కోదాడ మండల స్థాయి ప్రాథమిక ఉపాధ్యాయులకు తెలుగు, ఆంగ్లం, గణితం సబ్జెక్టులలో మూడు రోజుల శిక్షణ కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో చదవడం, రాయడంలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేకంగా రెమిడీయల్ తరగతులు నిర్వహించాలన్నారు. మూడు రోజులు ఉపాధ్యాయులు శిక్షణ ద్వారా నేర్చుకున్న విషయాలను తరగతి గదిలో బోధన ద్వారా సత్ఫలితాలు రాబట్టాలని కోరారు. ఎల్‌ఎఫ్‌ఎన్ రెమిడియల్ శిక్షణకు సంబంధించిన విషయ కరదీపికలను ఉపాధ్యాయులకు అందించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు రాజు, మార్కేండేయ, శిక్షణ రిసోర్స్‌పర్సన్ గోపి, రమానాయక్, వెంకటేశ్వర్లు, బుల్లయ్య, సురేష్, అజముద్దీన్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.20మునగాల05

## ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు!



**ప్రజాపక్షం/నడిగూడెం:** మండలంలోని రామాపురంచాకిరాల బ్రిడ్జి వద్ద రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు మేరకపోసినందున ఏజియాల్ ట్రాన్స్‌ఫార్మర్, ఎల్‌టి వైర్లు ప్రమాదకరంగా మారాయి. విద్యుత్ వైర్లు ఐదు అడుగుల ఎత్తులో ఉన్నాయని ప్రయాణికులు అదమరిస్తే అంతే సంగతులు అని ఇప్పటికైనా సంబంధిత అధికారులు యుద్ధప్రతిపాదకని ప్రత్యేక స్తంబాలు ఏర్పాటు చేసి విద్యుత్ వైర్లను సరిచేయాలని రైతు మారిశెట్టి నర్సింహరావు కోరారు. వేసవికాలంలో విద్యుత్ వైర్లు సాగి కిందకు జారడం సర్వ సాధారణం కాని వర్షాకాలం రాగానే సాగిన వైర్లను సరిచేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వాటిని వదలివేయడం వల్ల ప్రమాదాలకు కారణం అవుతున్నాయని వాపోయారు. మండలంలోని కొడిపుంజులగూడెం నుండి అడ్డరోడ్డు వరకు విద్యుత్ వైర్లు క్రిందకు వాలి ప్రమాదంగా ఉన్నందున విద్యుత్ అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని రైతులు కోరారు. మండలంలో పలు గ్రామాల్లో విద్యుత్‌కు సంబంధించిన మరమ్మతులు నిర్వహించి సక్రమంగా విద్యుత్ ను అందించాలని రైతులు అధికారులను కోరుతున్నారు.



## వెల్లంకిలో బెల్ట్ షాపుల మూసివేతకు వినతిపత్రం

ప్రజాపక్షం/రామన్నపేట : మండలంలోని, వెల్లంకి గ్రామంలో మద్యం అక్రమ విక్రయాలు, బెల్ట్ షాపుల వల్ల యువత పాడవుతుందని, కుటుంబాల్లో గొడవలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తూ వెల్లంకి బీజేపీ గ్రామశాఖ అధ్యక్షులు నకిరేకంటి మహేష్ ఆధ్వర్యంలో గ్రామంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజల నుంచి సేకరించిన సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని గ్రామ సర్పంచ్ ఇడెం రాధా శ్రీనివాస్‌కు, ఉపసర్పంచ్ మిరియాల రాజ్ కుమార్‌కు అందజేశారు. వెల్లంకి గ్రామ పరిధిలోని అన్ని బెల్ట్ షాపులను వెంటనే మూసివేయాలని, మద్యం నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో 9వ వార్డు మెంబర్ మొగిలి భాగ్యలక్ష్మి రమేష్, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రావు, డా.వి కృష్ణ, బాబురావు, భాస్కర్, ఉమాపతి, బాలరాజు, నారాయణ పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐకి సన్మానం

ప్రజాపక్షం/రామన్నపేట : రామన్నపేట పోలీస్ స్టేషన్‌కు నూతన సబ్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సతీష్ గోపాతిని నిదానపల్లి సర్పంచ్ నారపాక మాధవి యాదయ్యలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అందాలు మల్లయ్య, 6వ వార్డు సభ్యులు భాషమల్ల అనిత సంతోష్, మాజీ వార్డు సభ్యులు భాషమల్ల బాలరాజు పాల్గొన్నారు.

## ఎడిని కలిసిన వెల్లంకి చేనేత సహకార సంఘం పాలకవర్గం



ప్రజాపక్షం/రామన్నపేట : చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఏ.శ్రీనివాస్‌ను వెల్లంకి చేనేత సహకార సంఘం అధ్యక్షులు మిర్యాల ఉపేందర్, ఉపాధ్యక్షులు కొంగరి జానయ్య, కార్యదర్శి రుద్ర వెంకటేష్, సభ్యులు గంజి లక్ష్మయ్య, ఐటిపాముల శ్రీవేందర్, తాటి రాములు, రావిటి రమేష్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. చేనేత కార్మికులకులందరికి జియోటాగ్ వర్తింపజేయాలని, చేనేత కార్మికులకు ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని కోరినారు.

## ఆర్థిక సహాయం

ప్రజాపక్షం/రామన్నపేట : ఇటీవల అకాల మరణం చెందిన చిన్నలచ్చి సాయిలు కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చిన్నపాక పద్మావతి శ్రీనివాసులు పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నలచ్చి సాయిలు కుటుంబానికి అండగా ఉంటామని, అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గర్దాస్ విక్రమ్, మాజీ ఏఎంసి డైరెక్టర్ మండది విద్యాసాగర్ రెడ్డి, మంటిలింగస్వామి, గోళ్లపల్లి యాదయ్య, చిన్నపాక సురేష్, ఈర్లపల్లి రమేష్, ఈర్లపల్లి శేఖర్ పాల్గొన్నారు.

## నైపుణ్యాలు, టాలెంట్ తోడైతే అద్భుత ఆవిష్కరణలు సాధ్యం




ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : చదువుతో పాటు నైపుణ్యాలు టాలెంట్ తోడైతే అద్భుత ఆవిష్కరణలు సాధ్యమవుతాయని విద్యార్థుల ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి నిరంతర అభ్యాసంతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణతో కూడిన జీవితం ఎంతో అవసరమని విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య స్పష్టం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దేశ్ముఖి గ్రామంలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో ఆదివారం బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విజ్ఞాన్ యూనివర్సిటీ ప్రత్యేకంగా నిర్వహిస్తున్న పంచసూత్రాల 1.ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్, 2.ప్లానింగ్, ట్రైనింగ్, కమ్యూనికేషన్ సిస్టమ్, 3.కౌన్సిలింగ్ సిస్టమ్, 4.సీఆర్టీ తరగతులు, 5.బోధన పద్ధతి వల్లే తమ దగ్గర చదివిన విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని వివరించారు. యూనివర్సిటీ ఇన్చార్జ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కేవీ కృష్ణ కిశోర్, డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వరరావు, ఆయా విభాగాల డీన్లు, డైరెక్టర్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ డివిజన్ స్థాయి ప్రజావాణికి 14 అర్జీలు



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం నిర్వహించిన డివిజన్ స్థాయి 'ప్రజావాణి' కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి అత్యధికంగా 14 ఫిర్యాదులు వచ్చినట్లు డిఎఓ జె.శ్రీనివాస్‌శర్మ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించి అర్జీదారుల నుండి వినతిపత్రాలను స్వీకరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వచ్చిన వినతులను సంబంధిత శాఖల అధికారులకు వెంటనే బదిలీ చేసి, నాణ్యమైన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ కార్యాలయానికి 2, మిర్యాలగూడ మున్సిపాలిటీకి 2 దరఖాస్తులు వచ్చాయి. అలాగే మిర్యాలగూడ తహసీల్దార్ కార్యాలయానికి 1, మాడ్గులపల్లి తహసీల్దార్ కార్యాలయానికి 1, త్రిపురారం తహసీల్దార్ కార్యాలయానికి 1, జిల్లా పంచాయతీ అధికారి పరిధికి 1 దరఖాస్తుతో పాటు ఇతర శాఖలకు సంబంధించిన అర్జీలు నమోదయ్యాయి. ప్రజల ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో మిర్యాలగూడ ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మ, మండల వ్యవసాయాధికారి ఎం.బుష్పేంద్రమణి, నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఎండి. అహ్మదుల్లా, బిక్షం, జనార్ధన్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ మణిదీప్, ఉపాధి హామీ పథకం ఏపీడీ బాలకృష్ణ, విద్యుత్ శాఖ ఏఈ నవీన్, ఏపీఎం దిలీప్ కుమార్, హెచ్‌డబ్ల్యూఓ జానీ మియా పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ నాయకుడు సైదులు మృతి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మిర్యాలగూడ మండలంలోని కొత్తగూడెం శివారులో ఆదివారం రాత్రి అద్దంకి నార్కట్ పల్లి రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో దామరచర్ల మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కోట సైదులు అలియాస్ ఈశ్వర్ (42 ) తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. రూరల్ ఎస్ఐ ఎం.లక్ష్మయ్య తెలిపిన వివరాల మేరకు మృతుడు సైదులు తన బైక్‌పై మిర్యాలగూడ వైపు వెళుతుండగా, దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామానికి చెందిన బెజ్జం శ్రీనివాస్ తన కారును అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి బైకును ఢీకొట్టడంతో సైదులుకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు 108లో మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా చికిత్స పొందుతూ కోటా సైదులు మృతి చెందాడు. మృతునికి భార్య పుష్పలత, కుమార్తె ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.



ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల సంతాపం పరామర్శ

రోడ్డు ప్రమాదం తెలియగానే మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు సోమవారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చేరుకొని మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి, సంతాపాన్ని వ్యక్తం చేశారు. వారి వెంట దామరచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు, పలు సంఘాల నాయకులు ఉన్నారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి



ప్రజాపక్షం/నకిరేకల్ : నీట్ పేపర్ లీక్ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని,ఢిల్లీలో సోనమ్ వాంగ్‌చుక్ పిలుపుతో పార్లమెంట్‌కు వెళ్తున్న యువకులపై పోలీసులు లాఠీచార్జి చేయడాన్ని ఖండిస్తున్నట్లు పీవైఎల్ రాష్ట్ర కోశాధికారి ధరావత్ రవి పేర్కొన్నారు.పట్టణంలోని పన్నాలగూడెంలో పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు మామిడోజు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు నీట్ పేపర్ లీక్‌లో నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని,కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ఈసమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బివి చారి,ఉపాధ్యక్షుడు బందారు వెంకన్న,జిల్లా నాయకులు అంబటి నరసయ్య,పిట్టల అనిల్,వీరేష్, సైదులు,శ్రీనాథ్ పాల్గొన్నారు.



## ఉచిత కంటి వైద్య శిబిరం అభినందనీయం

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం అభినందనీయమని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు. సోమవారం పట్టణంలోని 47వ వార్డు కౌన్సిలర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఏఆర్ కంటి ఆసుపత్రి నిర్వాహకులు పాషా సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమాజ సేవా దృక్పథంతో ఈ క్యాంప్ ఏర్పాటు చేసిన ఏఆర్ కంటి ఆసుపత్రి నిర్వాహకులు పాషాని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ యండి షఫీఉల్లా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, కొనతం రాజేష్ రెడ్డి పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: పట్టణంలోని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ సబ్జెక్టుల్లో ఖాళీగా ఉన్న తాత్కాలిక అతిథి అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం. భీమార్జున రెడ్డి సోమవారం తెలిపారు. కళాశాలలో ఫిజిక్స్, కంప్యూటర్ సైన్స్ / కంప్యూటర్ అప్లికేషన్స్, ఇంగ్లీష్, కామర్స్, కెమిస్ట్రీ, జువాలజీ విభాగాలలో ఒక్కో ఖాళీ (మొత్తం 6 పోస్టులు) ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. సంబంధిత సబ్జెక్టులలో కనీసం 55 శాతం మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని వెల్లడించారు. పీహెచ్‌డీ, నెట్, సెట్ అర్హతలతో పాటు బోధనానుభవం ఉన్న అభ్యర్థులకు నియామకాల్లో మొదటి ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. అర్హత కలిగిన ఆసక్తిగల అభ్యర్థులు తమ విద్యార్హతల ధృవీకరణ పత్రాల జిరాక్స్‌తో కూడిన దరఖాస్తులను ఈ నెల 23వ తేదీలోగా కళాశాల కార్యాలయంలో నేరుగా సమర్పించాలని సూచించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రంలో అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాపక్షం/నకిరేకల్ (కట్టంగూరు) : మండలంలోని దుగినెల్లి గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఇస్మాయిల్ పల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ జాల ఆంజనేయులు సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2026 రబీ సీజన్లో మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో దుగునెల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఇంచార్జిగా ఉన్న కారింగ్ సైదులు అక్రమాలకు పాల్పడ్డాడని ఆరోపించారు.రైతులకు చెందిన ధాన్యాన్ని నకిలీ ట్రక్ షీట్ లు సృష్టించి తన సొంత ఖాతా లోకి మళ్ళించాడని అన్నారు.మరికొంత మంది నకిలీ రైతుల ఖాతా లోకి నిధులను మళ్ళించాడని పేర్కొన్నారు.పై అధికారులు పూర్తి విచారణ జరిపి అక్రమాలకు పాల్పడిన సైదులు పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వినతిపత్రం సమర్పించిన వారిలో జానకిరామిరెడ్డి,కృష్ణ,నర్సింహ్మ,శంకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## స్పాట్ అడ్మిషన్లు

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల అండ్ కళాశాలలో 2026/27 విద్యా సంవత్సరాలనికి గాను స్పాట్ అడ్మిషన్లు ప్రారంభం అయినట్లు ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తెలిపారు. 6వ తరగతిలో 7 సీట్లు, 7వ తరగతిలో 10 సీట్లు, ఇంటర్ మొదటి సంవత్సరం అగ్రికల్చర్ క్రాప్ ప్రొడక్షన్ విభాగంలో 20 సీట్లు ఖాళీగా ఉన్నాయని అర్హత గల విద్యార్థులు ఈనెల 21, 22, 23 తేదిలలో పాఠశాలకు వచ్చి అడ్మిషన్లు పొందాలని ఆమె సూచించారు.

## పచ్చదనంతో పర్యావరణం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** పచ్చదనంతో పర్యావరణ సమతుల్యం ఏర్పడుతుందని కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి మొక్కల పంపిణి కార్యక్రమంలో భాగంగా ఆయన సోమవారం పట్టణంలోని బిసి కాలనీలో ప్రతి ఇంటికి రెండు మొక్కలు పంపిణి చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మొక్కలను నాటి వాటిని జాగ్రత్తగా సంరక్షించుకోవాలని సూచించారు. చెత్త బండి వచ్చినప్పుడు విధిగా చెత్తను అందులో వేయాలని సూచించారు. ప్రజలు పరిశుభ్రతకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి డాకునాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ సరస్వతి, ఉప సర్పంచ్ కొడిదాల పద్మ వెంకటయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఏకరూప దుస్తువులు పంపిణీ



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల పరిధిలోని కస్తూర్బా పాఠశాలలోని 379 మంది విద్యార్థినిలకు సోమవారం ఎంఈవో నాగేశ్వర్‌రావు చేతుల మీదుగా ఏకరూప దుస్తువులను పంపిణి చేశారు. ఈసందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థినిలకు నాణ్యమైన బోధనతో పాటు నాణ్యమైన ఆహారం కూడా అందించాలని సూచించారు. విద్యతో పాటు విద్యార్థులు క్రీడా రంగంలో కూడా నైపుణ్యం సాధించాలని అన్నారు. ఈకార్యక్రమంలో కేజిబివి ప్రిన్సిపల్ సరళ, ఏపిఎం యాదయ్య, ప్రమీల, లింగమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## వర్ధమానిగూడెంలో భూముల రీ సర్వే

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన భూముల రీ సర్వే కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక తహశీల్దార్ నరేందర్ రెవెన్యూ సిబ్బందితో కలిసి మండల పరిధిలోని వర్ధమానిగూడెంలో భూముల రీ సర్వేను ప్రారంభించారు. ఈసందర్భంగా తహశీల్దార్ నరేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన భూముల రీ సర్వే కు మండల పరిధిలోని రైతులందరూ అధికారులకు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో సర్వేయర్ విజయలక్ష్మి , ఆర్ఐ ఓర్సు శ్రీనివాసులు, జీపివోలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బిసి విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శిగా రాంబాబు



**ప్రజాపక్షం/మునగాల:** బిసి విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శిగా బత్తుల రాంబాబును నియమిస్తున్నట్లు బిసి విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన విద్యార్థి సంఘ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, బిసి సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ర్యాగ అరుణ్‌కుమార్ అదేశాల మేరకు బిసి సంఘం బలోపేతం కోసం కమిటిలు వేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కార్యదర్శి బత్తుల రాంబాబు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తానని, జిల్లాలోని అన్ని మండలాల్లో త్వరలో నూతన కమిటి వేసి బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. నా నియమకానికి సహకరించిన బిసి ఉద్యమ రథసారథి ఆర్ కృష్ణయ్య, బిసి సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ర్యాగ అరుణ్‌కుమార్, జిల్లా అధ్యక్షులు పోలోజు మహేష్‌చారి, బిసి సేన జాతీయ కార్యదర్శి నరాల రుక్మారావు లకు కృతజ్ఞతలు తెలిపారు. బిసి విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలి



**ప్రజాపక్షం/చివ్వెంల :** మండలంలోని మిని గురుకులం ఎస్‌టి (బాలికల) పాఠశాల అకౌంటెంట్ పోస్టు తనకు రావల్సి ఉండగా అక్రమంగా వేరే వారికి కేటాయించారని ఆరోపిస్తూ దీనిపై సమగ్ర విచారణ చేసి తనకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం పాఠశాల ఎదుట బానోతు యశోద తన భర్త దుర్గస్వామినాథ్‌తో కలిసి నిరసన తెలిపారు. మిని గురుకులంలో ఖాళీగా ఉన్న అకౌంటెంట్ పోస్టుకు సంబంధించి 27 మే 2026న తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ హైదరాబాద్‌లోని ప్రధాన కార్యాలయం నుండి తన పేరుతో ఆర్‌సి కార్యాలయంలో మెమో పంపడం జరిగిందన్నారు. ఆ మెమో ఆధారంగా తనకు జాయినింగ్ ఆర్డర్ ఇవ్వకుండా ఆర్‌సిఓ కాలయాపన చేస్తుందని ఆరోపించారు. తన పేరుపై వచ్చిన మెమోను అక్రమంగా మార్చి 2 జూలై సాయిప్రత్యూష అనే మహిళను నియామకం చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై పలు మార్లు ఆర్‌సిఓను కలిసినా వివరణ కోరగా తనకు ఆర్డర్ కాపీ ఇవ్వకుండా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం జరిగిందన్నారు. తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ నిబంధనలకు విరుద్ధంగా స్థానికురాలినైన తనకు ఇవ్వకుండా నాన్‌లోకల్ వారికి కేటాయించడం అన్యాయమన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి తనకు తగు న్యాయం చేయాలని కోరారు.

## రైతు ఏడ్చిన రాజ్యం- ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుపడినట్లు చరిత్రలో లేదు



**ప్రజాపక్షం/మునగాల:** రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుపడినట్లు చరిత్రలో లేదని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని నేలమర్రి గ్రామంలో పంట పొలాలను పరిశీలించి రైతు కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాట్లతో పచ్చగా కళకళలాడిల్సిన వ్యవసాయ భూములు, సాగునీటి కొరత కారణంగా బీడు భూములుగా మారే పరిస్థితి నెలకొనడం అత్యంత బాధకరమన్నారు. వ్యవసాయానికి అవసరమైన నీటిపై స్పష్టత లేక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని, పర్యావరణ వాతావరణ నిపుణులు ముందుగానే హెచ్చరించినప్పటికీ ప్రభుత్వం ఎలాంటి ముందస్తు ప్రణాళికలు రూపొందించలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తొగరు రమేష్, సీనియర్ నాయకులు కందిబండ సత్యనారాయణ, కోలా ఉపేందర్‌రావు, ఇంద్రశేఖర్‌రెడ్డి, నాగిరెడ్డి పాల్గొన్నారు.

## వానల కోసం గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/చందంపేట;** చందంపేట మండలం చిత్రియాల గ్రామంలో సర్పంచ్ చాట్ల చిరంజీవి ఆధ్వర్యంలో వర్షాలు సంవృద్ధిగా కురిసి రైతులకు మేలు జరగాలని గ్రామస్థులు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ చిరంజీవి, గ్రామ పెద్దలు, రైతులతో కలిసి గ్రామ దేవతల వద్ద నీళ్ళు పోసి పూజలు చేశారు. వర్షాభావ పరిస్థితులు నెలకొన్న తరుణంలో పంటలు ఎండిపోతున్నాయని రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని అన్నారు. మంచి వర్షాలు పండి పంటలు సంవృద్ధిగా పండి, గ్రామం సుభిక్షంగా ఉండాలని గ్రామదేవతలను ప్రార్థించారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.



## కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ధర్నా

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు అనంతుల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధులను కార్మికుల కోసమే వినియోగించా లన్నారు. పెండింగ్‌లో ఉన్న సంక్షేమ పథకాల దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, ఏకలక్ష్మి, శ్రీకాంత్, కార్మిక సంఘం నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



## చేనేత రంగానికి పెద్దపీట

**ప్రజాపక్షం/మునుగోడు:** అంతరించిపోతున్న చేనేత రంగానికి పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి చేనేత పద్మశాలి సంఘం రుణపడి ఉంటుందని డిసిసి అధ్యక్షుడు పున్న కైలాష్ నేత అన్నారు.సోమవారం మునుగోడు పట్టణంలో చేనేత సహకార సంఘం పాలక వర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై నూతన పాలకవర్గానికి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో ఏనాడూ చేనేత రంగానికి నిధులు విడుదల చేయలేదని, కేవలం మాటలకే పరిమితమైన వాగ్దానాలతో చేనేత రంగాన్ని కుదేలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.గడిచిన రెండున్నర సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుమారు 2000 కోట్ల రూపాయలు కేటాయించి చేనేత రంగాన్ని ఆదుకున్నారని ప్రశంసించారు.కార్యక్రమంలో చేనేత సంఘ నాయకులు, పద్మశాలి సంఘ ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బిఎల్ఓ సుజాత పనితీరు ప్రశంసనీయం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించడంలో బిఎల్ఓ సుజాత పనితీరు ప్రశంసనీయమని తహశీల్దార్ సాయిగౌడ్ అభినందించారు. సూర్యాపేట పట్టణ పరిధిలోని 7వ వార్డు పిఎస్ నంబర్ 82 బిఎల్ఓగా విధులు నిర్వహిస్తున్న తంతెనపల్లి సుజాత బిఎల్‌ఏల సహాయంతో ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను సోమవారం విజయవంతంగా పూర్తి చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియను బాధ్యతతో డిస్ట్రిబ్యూషన్ మొత్తం 952, ఆన్‌లైన్ కంప్లీటెడ్ 825, ఆన్‌లైన్ ఓట్లు 3, డెత్, షిఫ్టింగ్, డిలీట్ 124 ఓట్లుతో 100 శాతం పూర్తి చేసి ప్రతి ఒక్క ఇంటికి స్టికర్ అతికించి సమర్థవంతంగా నిర్వర్తించి ఎన్యుమరేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ లాలు నాయక్, సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, బిఎల్ఓలు బొజ్జ అనిత, ఉషారాణి, గట్టు రమ్య, బిఎల్‌ఏ దైద కృష్ణ, వీర్జాల వేణు పాల్గొన్నారు.

## ఫిట్నెస్ లేని ప్రైవేటు పాఠశాలల బస్సులను సీజ్ చేయాలి

**ప్రజాపక్షం/తిరుమల గిరి సాగర్ :** ఫిట్నెస్ లేని ప్రైవేట్ పాఠశాల బస్సులను సీజ్ చేయాలని ఎమ్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి కే శ్రీనివాస్ వినతిపత్రం అందజేశారు.అనంతరం ఎమ్.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఫిట్నెస్ లేని ప్రైవేటు పాఠశాలల బస్సులను తక్షణమే తనిఖీ చేసి వాటిని సీజ్ చేయాలని,ప్రతి పాఠశాల యాజమాన్యం బస్సులో హెల్పర్ ను ఖశ్చితంగా ఉండేలా చూడాలని, అదేవిధంగా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ఇష్టారాజ్యంగాయూని షామ్స్ పుస్తకాల పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తూ పేద,మధ్య తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, తక్షణమే వాటిని తనిఖీ చేసి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మండల నాయకులు ఆదిమళ్ళ సత్య నారాయణ,తదితరులు పాల్గొన్నారు.





## చెట్లను సంరక్షించాలి

**ప్రజాపక్షం/గుండాల;** ప్రతి ఒక్కరు చెట్లను నాటి వాటిని సంరక్షించాలని గుండాల మండం వంగాల గ్రామ సర్పంచ్ చిప్పలపల్లి యాదమ్మ నర్సింహ్ గ్రామ ప్రజలకు సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటికి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా సోమవారం వంగాల గ్రామంలో ఇంటింటికి మొక్కలను పంపిణి చేసి వాటిని సంరక్షించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ యాదగిరి, వార్డు సభ్యులు, సెక్రటరీ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భిక్షమయ్యగౌడ్ జన్మదినం



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో సోమవారం ఆలేరు మాజీ ఎంఎల్ఏ బూడిద బిక్షమయ్య గౌడ్ జన్మదిన వేడుకలు మాజీ జెడ్పీటిసి మందడి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచి మాజీ ఎంఎల్ఏ బిక్షమయ్యగౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎండి. ఖలీల్, ఉమ్మడి నల్గొండ జిల్లా వైస్ చైర్మన్ పాండరి, బాల్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు శ్రీనివాస్, రాజీరెడ్డి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగ్, నోట్‌బుక్స్, స్టేషనరీ

**ప్రజాపక్షం/డిండి;** యూత్ ఫర్ సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన మేనేజర్ అరవింద్ సహాయ సహకారాలతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డిండి ప్రాజెక్ట్ విద్యార్థులందరికి ఒక బ్యాగ్, 5 నోట్ బుక్స్, స్టేషనరీ, డిక్షనరీతో కూడిన 12 వస్తువులను ఒక్కరికి సుమారుగా రూ. 1500ల విలువగల కిట్‌లను 150 మంది విద్యార్థులకు అందజేశారు. వారితో పాటు 8వ తరగతి చదివే 30 మంది విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ మెటీరియల్‌ను మండల విద్యాధికారి పగిడిపాటి నర్సింహ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గీతాంజలి, పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో అందించారు. పాఠశాల విద్యార్థులపై యూత్ ఫర్ సేవా వారు చూపిన శ్రద్ధకి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం తరుపున ప్రధానోపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు.



# అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ ఉత్తమ్- పద్మావతి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అనుక్షణం ప్రజాశ్రేయస్సుకై కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి దంపతులు నిజాయితీకి నిలువెత్తు నిదర్శనమని తెలంగాణ రాష్ట్ర వికలాంగులసంస్థ కార్పోరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య కొనియాడారు. సోమవారం హుజూర్‌నగర్‌లోని ఇందిర భవన్‌లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గెల్లి రవి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఉత్తమ్ పద్మావతి లపై చేసిన అరోపణులు, పలు విమర్శలు చేస్తూ బహిరంగ చర్చకు సిద్ధమా అని విసిరిన సవాలుపై కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘాటుగా స్పందించారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాసగౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లిఖార్జునరావు, మాజీ జడ్పీటిసి గల్లా వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి ముషం సత్యనారాయణ, బచ్చు రామారావు, కస్తాల దిల్ పాల్గొన్నారు.

# సూర్యాపేటలో పురీజగన్నాథ రథయాత్ర





**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేట పట్టణంలో సోమవారం ఇస్కాన్ ఆధ్వర్యంలో పురీ జగన్నాథ స్వామి రథయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర రథయాత్ర మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రథయాత్రలో పాల్గొని భక్తులతో కలిసి స్వామివారి రథాన్ని లాగుతూ భక్తిబావాన్ని చాటిచెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తి, ఐకమత్యం, సనాతన ధర్మ పరిరక్షణకు ఇటువంటి కార్యక్రమాలు ఉపకరిస్తాయన్నారు. జగన్నాథ స్వామి వారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వెలుగు వెంకన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కక్కిరేణి శ్రీనివాస్, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్ సంఘం ఆత్మకూర్ మండల శాఖ



**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం) :** మండలంలోని మెటేషన్ హాల్ ఆవరణలో సీనియర్ సిటిజన్ సంఘం ఆత్మకూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎర్రగుంట వెంకటేశ్ ముఖ్య అతిథిగా హాజరై సంఘ కార్యక్రమాలపై మార్గదర్శనం చేశారు. సీనియర్ సిటిజన్ సభ్యులకు సభ్యత్వ (మెంబర్షిప్) గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ సంఘానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఆత్మకూర్ గ్రామ శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు సామ నర్సిరెడ్డి, ఉపాధ్యక్షుడు బోడ యాదగిరి, కార్యదర్శి, మజ్జిగ నర్సయ్య, కోశాధికారి జక్క శివారెడ్డి ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షులు ఎర్రగుంట వెంకటేశ్ మాట్లాడుతూ వృద్ధుల సమస్యలను గ్రామస్థాయి నుంచే గుర్తించి త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రతి గ్రామ కమిటీ చురుకుగా పనిచేయాలని, సీనియర్ సిటిజన్ల సంక్షేమమే సంఘం ప్రధాన లక్ష్యమని అన్నారు.

## పరామర్శ

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు గోదాసు శ్రీనివాస్ మాతృమూర్తి గోదాసు పుష్పమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రిటైర్డ్ ఇరిగేషన్ ఈఈ బొడ్డు సాలయ్య పెద్ద అన్న రిటైర్డ్ రైల్వే ఎంప్లాయ్ బొడ్డు రాములు అనారోగ్యంతో మృతి చెందడంతో కాంగ్రెస్ మండల నాయకులు కుటుంబ సభ్యులను పరామర్శించి పూలమాలలు వేసి సంతాపం తెలియజేశారు. మండల అధ్యక్షులు పున్న జగన్మోహన్, మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెంకట్ రాజిరెడ్డి, పాల్గొన్నారు.



## ఉచిత గోవుల పంపిణీ

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల పరిధిలోని ఇంద్రపాలనగరం శ్రీ నరసింహ స్వామి అఘోర ఆధ్వర్యంలో నడుస్తున్న 'జగద్గురు శ్రీ ఆది శంకర గోశాల'కు సోమవారం 'యుగ తులసి గోమాక్షేత్రం' తరపున 37 గోవులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా యుగ తులసి ఫౌండేషన్ చైర్మన్,టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు శివకుమార్ మాట్లాడుతూ మా తల్లిగారి సొంత ఊరైన ఇంద్రపాలనగరంలోని గోశాలకు 37 గోవులను అందించడం నాకు ఎంతో సంతోషాన్ని తృప్తిని ఇ స్తుందని రాబోయే రోజుల్లో ఈ గ్రామానికి 100 గోవులను ఉచితంగా ఇస్తానని అన్నారు.





## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయం

**ప్రజాపక్షం/మర్రిగూడ:** గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన రహదారుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.మండలంలోని శివన్నగూడెం గ్రామంలో శివన్నగూడెం నుండి ఇందుర్తి, కొట్టాల,నామాపురం మీదుగా తెరటిపల్లి గ్రామం వరకు రూ.30 కోట్ల 50 లక్షల వ్యయంతో చేపట్టనున్న 9.2 కిలోమీటర్ల ఆర్అండ్‌బి రోడ్డు అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రహదారి నిర్మాణం పూర్తయిన తర్వాత ఆయా గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు విద్య, వైద్యం,వ్యవసాయం మరియు వాణిజ్య కార్యకలాపాలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

## రాష్ట్రస్థాయిలో బహుమతులు



**ప్రజాపక్షం/రామన్నపేట :** ఈనెల18 న మెదక్ జిల్లా ఇందిరా ప్రియదర్శిని అథ్లెటిక్స్ స్టేడియంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి మిడిల్ అండ్ లాంగ్ డిస్టెన్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు తోటకూరి శివాని బి.ఏ.ప్రథమ సంవత్సరం అండర్ 18 బాలికల 1500 మీటర్ల విభాగంలో గోల్ మెడల్, జి.సునీల్ బి.ఏ.ద్వితీయ సంవత్సరం పురుషుల 1500 మీటర్ల విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారని కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం తెలియజేశారు.రాష్ట్రస్థాయిలో బహుమతులు సాధించిన విద్యార్థులను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.శివాని మరియు సునీల్ గత కొంత కాలం నుండి హనుమాన్ ట్రైనింగ్ సెంటర్ భువనగిరిలో,అథ్లెటిక్స్ కోచ్ కోనేటి గోపాల్ వద్ద శిక్షణ తీసుకుంటున్నారని తెలియజేస్తూ భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ అధ్యాపకులు డాక్టర్ ఎం.రవీందర్ రావుతో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

## రూ.50 వేల ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలంలోని ధర్మారం గ్రామ రేషన్ డీలర్ మాడోత్ అనిత భర్త భగవాన్ నాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబానికి జిల్లా రేషన్ డీలర్ల సంఘం తరఫున రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ భగవాన్ నాయక్ మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, బాధిత కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు కందుల శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోయలగూడెం వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్, పార్వతమ్మ యాదయ్య, తుర్కపల్లి మండల అధ్యక్షుడు కుకుటపు నవీన్, భువనగిరి మండల అధ్యక్షుడు గంగాదేవి మహేష్ పాల్గొన్నారు.



## వన మహోత్సవ కార్యక్రమం

**ప్రజాపక్షం/నాంపల్లి** :మండలంలోని సుంకిశాల గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఇంటింటికి నాలుగు ముక్కలు నాటాలని గ్రామ సర్పంచ్ కలకొండ దుర్గయ్య మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేశారు. ప్రతి ఇంటికి మొక్కలు,బొప్పాయి,నేల తంగేడు,ఇతర పండ్ల మొక్కలను ప్రతి ఇంటికి పంచడం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో పండ్ల మొక్కలను నాటుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి,ఉప సర్పంచ్,వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## జలధారాభిషేక మహోత్సవం

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** లోక క్షేమం,సకాలంలో వర్షాలు కురవాలనే సంకల్పంతో సోమవారం శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి సన్నిధిలో జలధారాభిషేక మహోత్సవం వైభవంగా నిర్వహించారు.కాశీ విశ్వేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవస్థానం వ్యవస్థాపకులు పెందోట సోము దంపతులు,నార్కట్‌పల్లి సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.అర్చకులు అనంతాచార్యులు వేదోక్తంగా పూజలు చేశారు.అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టారు.సర్పంచ్ భరత్ కుమార్,నాగలక్ష్మి దంపతులు అన్నప్రసాద దాతలుగా వ్యవహరించారు. ఈకార్యక్రమంలో కార్యనిర్వాహకులు గడగోజు సత్యానారాయణ చారి,చైర్మన్ చోలేటి బ్రహ్మచారి,వైస్ చైర్మన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీను మృతి బాధాకరం

**ప్రజాపక్షం/నడిగూడెం:** మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు, భవన నిర్మాణ కార్మికుడు మేస్త్రీ దేవరంగుల శ్రీను మృతి బాధకరమని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఏపూరి తిరపతమ్మ సుధీర్ అన్నారు. సోమవారం శ్రీను దశదిన కర్మలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అకస్మాత్తుగా గుండెపోటుతో శ్రీను మృతి చెందడం దురదృష్టకరమన్నారు. వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలియజేసి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లపు శ్రీను, ఉప్పతల శ్రీను, చిన్న తిరుమలి, దేవరంగుల రాము, పల్లపు కోటేష్, దేవరంగుల మధు, గుంజ కోటేష్, సత్యం పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలకు స్వంత ఖర్చులతో రంగులు

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** 2024లో రంగాపురం పాఠశాలకి వచ్చినప్పుడు ఆరుగురు విద్యార్థులున్నారు. ఉపాధ్యాయులు రాజశేఖర్ బడికి రాని పిల్లలని స్వంతంగా తన బండిమీద రప్పించడంతో పాటు జంగాల కాలనీ వాసులకి విద్య అవశ్యకత వివరిస్తూ తల్లిదండ్రులని ఒప్పించి బడికి రప్పిస్తున్నాడు. అనేక సామాజిక కార్యక్రమాల ద్వారా ముమ్మందే రాజశేఖర్ పాఠశాలకు రంగులు వేయించడం గొప్ప విషయమని గ్రామ సర్పంచ్ కట్టా కళ్యాణి అశోక్, మండల విద్యాధికారి చత్రునాయక్, పంచాయతీ కార్యదర్శి కపిల్ లు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగుల హరివిల్లు రంగాపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులను ఆకర్షించేలా, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా ఉపాధ్యాయుడు రాజశేఖర్ కృషి చాల సంతోషంగా ఉందన్నారు.



## తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు




**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ నియోజకవర్గంలో తాగునీరు సమస్యలు తలెత్తకుండా ముందస్తూ చర్యలు చేపట్టాలని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ రాష్ట్ర మంత్రులను కోరారు. సోమవారం నల్గొండలోని ఉదయాదిత్య భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందించేందుకు అవరసమైన మౌలిక సదుపాయాలను వెంటనే కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పెండ్లిపాకల 7 ఎంఎల్‌డి వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ వద్ద ఇటీవల మరమత్తులు చేసిన 33/415 ట్రాన్స్‌ఫార్మర్‌కు అదనంగా మరో ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేయడంతో పాటు బాట్లపల్లి పంప్ హౌజ్‌లో అదనపు మోటార్‌ను ఏర్పాటు చేయాలని మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మ ణ్‌కుమార్‌ల దృష్టికి తీసుకెళ్ళారు. ఈ ప్రతిపాదనలు అమలైతే తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండదని వివరించారు. డిండి ప్రాజెక్టు నుండి ఇప్పటికే సాగునీటిని విడుదల చేసినందున ప్రాజెక్ట్‌లో తగినంత నీటి నిల్వలు ఉన్న నేపథ్యంలో వానాకాలం పంటలకు ఆటంకం లేకుండా సాగునీరు అందించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కోరారు. దీనిపై మంత్రి వెంటనే స్పందించి, రైతులకు నిరంతరాయంగా సాగునీరు అందేలా అవసమైన చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులను ఆదేశించినట్లు ఎంఎల్‌ఏ తెలిపారు.

## ప్రజా సమస్యలపై పోరాటంలో ముందుటాం



**ప్రజాపక్షం/బొమ్మలరామరం :** ప్రజా సమస్యలపై పోరాటంలో ముందుటా మని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడలు రామ చందర్ రావు అన్నారు. మండలంలోని చీకటిమామిడి గ్రామం నుండి భువనగిరి మండలోని వడపర్తి గ్రామం వరకు రోడ్డు నిర్మాణంలో జరుగుతున్న ఆలస్యం నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో పాద యాత్రను సోమవారం నిర్వహించారు. ఈ పాదయాత్ర ముగింపు సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్టంలో పరిపాలన కుంటుపడినదని అన్నారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి అనులన్ని కేంద్రం నిధులతోనే జరిగినవని, రాష్ట్రంలో అభివృద్ధి కోసం అప్పుల కోసం ఆరాటపడుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కాసం వెంకటేశ్వర్లు,గూడూరు నారాయణరెడ్డి, జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యుడు కురిమాండ్ల ఈశ్వర్ గౌడ్, రంగరామ గౌడ్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఫక్కుర్ రాజేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వినోద్ నాయక్, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## భారత ప్రజాస్వామ్యానికి తిరుగులేని శక్తి- హక్కు ఓటు



**ప్రజాపక్షం/రామన్నపేట** : కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి ఎస్ఐఆర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌లో భాగంగా సర్నేనిగూడెం, వెల్లంకి, సిరిపురం, బోగారం గ్రామాలలో 8నుంచి 19 వరకు 12 బూతులలో ఎస్ఐఆర్ ప్రక్రియ ను బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో పరీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు అనేది భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో తిరుగులేని శక్తి ఓటు హక్కుఅని, నిజమైన భారత పౌరులు ప్రతి ఒక్కరూ పొందవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య, మండల ప్రధాన కార్యదర్శులు జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివకుమార్, సిరిపురం ఉప సర్పంచ్ మూడుదుడ్ల రమేష్, బిజెపి నాయకులు నకిరేకంటి మహేష్, చిక్క బాబురావు, వీరమల్ల సత్యనారాయణ, మద్దెపురి ఐలయ్య ఆయా గ్రామాల బిఎల్ఏ2లు తదితరులు పాల్గొన్నారు.

## బడుగుల ఆశాజ్యోతి భిక్షమయ్య గౌడ్



**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** ఆలేరు మాజీ శాసనసభ్యులు వివిధ బిక్షమయ్యగౌడ్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుధీర్ రెడ్డి మాజీ సింగల్ విండో చైర్మన్ బాల నరసింహ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** జనహృదయనేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ జన్మదినం సందర్భంగా, బిఆరెస్ నాయకులు, బిక్షమయ్య అభిమానులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో నాయకులు సింగిరెడ్డి నర్సింహారెడ్డి, బబ్బూరి రవీంద్రనాథ్ గౌడ్, నరేందర్ రెడ్డి, పరమేష్ యాదవ్, గిద్దె కరుణాకర్, కల్లూరి ప్రభాకర్ రెడ్డి, పుట్ట సాయిలు, రహమత్ షరీఫ్, నాంసాని సత్యనారాయణ పాల్గొన్నారు.



## గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో హుజూర్‌నగర్



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** పట్టణానికి చెందిన శీలం వెంకి గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నారు. హైద్రాబాద్‌లోని ఎపిఆర్ జూన్ 26న 1212 మందితో నిర్వహించిన అతి పెద్ద కరాటే ప్రదర్శనలో ఆయన కూడా పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అధికారిక ధృవీకరణ పత్రాన్ని, మెడల్ ని అందుకున్నారు. ధృవీకరణ పత్రాన్ని సుమన్ పోటోకాన్ అకాడమి ఆఫ్ ఇండియా పౌండర్ బూడిద సైదులు, ఎస్ఎస్‌కె ఇనిస్ట్యూట్ కరాటే మాస్టర్ రామకృష్ణ నాయక్ చేతుల మీదుగా మెడల్ సర్టిఫికెట్ అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు పోటీదారులు పాల్గొన్నారు.

## నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం



**ప్రజాపక్షం/రామన్నపేట :** బోగారం మిశ్రమ చేనేత సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా వనం కృష్ణయ్య, ఉపాధ్యక్షుడిగా రచ్చ ఆనంద్, కార్యదర్శిగా లక్ష్మ ణ్ బాబు, కోశాధికారిగా రాపోలు సత్యనారాయణ డైరెక్టర్లుగా జెల్ల వెంకటేశ్వర్లు, కందగట్ల శ్రీనివాసులు, జెల్ల మల్లేశం, రాపోలు చంద్రకళ, భోగ పుష్పలత ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి చేనేత కార్మికుల సంక్షేమమే తమ ప్రధాన లక్షమని అందరి సహకారంతో సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ మాజీ అధ్యక్షులు, గ్రామ పెద్దలు, డైరెక్టర్లు, యువకులు, చేనేత సంఘ సభ్యులు మరియు గ్రామ ప్రజలు హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు

## భూ రీ సర్వే ప్రారంభం



**ప్రజాపక్షం/నాంపల్లి:** మండలంలోని మల్లాపురాజు పల్లి గ్రామంలో సోమవారం భూ రీ సర్వే పనులు ప్రారంభమయ్యాయి.డిప్యూటీ తహసిల్దార్ వెంకన్న ఆధ్వర్యంలో చేపట్టిన ఈ సర్వేలో గ్రామాలను తిరిగి కొలతలు చేయడం,సరిహద్దులను నిర్ణయించడం, రికార్డులను నవీకరించే పనులు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ మాట్లాడుతూ భూములకు సంబంధించి ఏవైనా వివాదాలు, సరిహద్దు సమస్యలు ఉంటే వాటిని అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. భూ రికార్డులను ఆధునీకరించడం ద్వారా భవిష్యత్తులో భూ సంబంధిత సమస్యలకు చెక్ పెట్టే అవకాశం ఉంటుందని,రైతులకు న్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ఆర్.ఐ, ల్యాండ్ సర్వేయర్లు,జిపిఓలు,రెవెన్యూ సిబ్బంది, రైతులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మురుగునీటి శుద్ధి కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/రామన్నపేట** : రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మురుగు నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య వసతులు కల్పించడంతో పాటు, పర్యావరణ పరిరక్షణకు దోహదపడే ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాల సమగ్ర అభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే అన్నారు.

